సీజనల్ వ్యాధుల నియంత్రణకు కార్యాచరణ

పెద్దపల్లి, జూన్24: సీజనల్ వ్యాధుల నియంత్రణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం వానకాలం సీజనల్ సమస్యల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత 5 సీజన్ల డేటా ప్రకారం లోతట్టు ప్రాంతాలు, నీటి నిల్వ అధికంగా ఉండే ప్రాంతాలను గుర్తించి, అక్కడ డీ –వాటరింగ్ చేసే ప్రణాళికలు కార్యాచరణ ను సిద్ధం చేయాలన్నారు. రెగ్యులర్గా ఫాగింగ్ నిర్వహించాలన్నారు. స్థానిక సంస్థల అధికారులు, వైద్యాధి కారులు సమన్వయంతో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ దోమలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని చెరువులు, కుంటలు, నీటి వనరులను తనిఖీ చేయాలని, ఎక్కడైనా కట్ట బలహీనంగా ఉంటే వెంటనే మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ, విద్యాశాఖ, మున్సిపల్శాలపై సమీక్షించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్లో డీఎంహెచ్వో డాక్టర్ కే ప్రమోద్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సకాలంలో సీఎంఆర్ డెలివరీ పూర్తి చేయాలి

వానకాలం 2023–24, రబీ 2023–24 సీజన్కు సంబంధించి సీఎంఆర్ డెలివరీ నిర్దేశించిన గడువులోగా సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్తో కలిసి సంభందిత అధికారులతో సీఎంఆర్ డెలివరీపై, రేషన్ బియ్యం అక్రమ తరలింపు, నిల్వల నివారణకు తీసుకోవల్సిన చర్యలపై సమీక్షించారు. సమావేశంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ ప్రేమ్ కుమార్, డీటీసీఎస్లు, తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్లను రద్దు చేయాలి

పెద్దపల్లి, జూన్24: కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఐఎఫ్టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ వెంకన్న డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టీయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఐఎఫ్టీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఈ నరేశ్, ప్రధాన కార్యదర్శి బీ అశోక్, ఉపాధ్యక్షుడు చిలుక శంకర్, కోశాధికారి డీ బుచ్చమ్మ, జిల్లా నాయకులు ఎం దుర్గయ్య, బీ బుచ్చయ్య, తిప్పని రాంకీ, కే ఎల్లయ్య, ఎడ్ల రవికుమార్, మెరుగు చంద్రయ్య, కే మల్లేశం, పీ రమేష్, పీ వెంకటస్వామి, ఎం కాంతయ్య, తిరి బాలకృష్ణ, నాగరాజు, పయ్యావుల శ్రీకాంత్, మర్రి శ్రావణ్, రూపేశ్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

కాల్వశ్రీరాంపూర్, జూన్24: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి సూచించారు. మల్యాల మోడల్ స్కూల్ను సోమవారం సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. భోజనం సరిగా అందడం లేదని, కోడిగుడ్లు పెట్టడం లేదంటూ విద్యార్తులు జడ్పీటీసీ దృష్టికి తీసుకువచ్చారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ప్రైవేటుకు ధీటుగా బోధన చేయాలని సూచించారు.

ఎమ్మెల్యే సంజయ్ దిష్టిబొమ్మ దహనం

కమాన్పూర్ : దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్మారం : మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

గోదావరిఖని, జూన్ 24: బీఆర్ఎస్ నుంచి శాసనసభ్యుడిగా గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్కుమార్ను ద్రోహిగా పేర్కొంటూ, ఎమ్మెల్యే పదవీకి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం గోదావరిఖని ప్రధానచౌస్తాలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు మ్మెల్యే సంజయ్కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష, రామగుండం మున్సిపల్ కార్పొరేటర్లు అయిత శివకుమార్, పాముకుంట్ల భాస్కర్, కష్ణవేణి, బీఆర్ఎస్ గంగానగర్ పట్టణ అధ్యక్షుడు అచ్చెవేణు, రామగుండం పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, నాయకులు మెతుకు దేవరాజు, చెలకలపల్లి శ్రీనివాస్, బొడ్డు రవీందర్, తోకల రమేశ్, నూతి తిరుపతి, జక్కుల తిరుపతి, సట్టు శ్రీనివాస్, బొజ్జ కొమురయ్య, తిమోతి ఉన్నారు.

జగిత్యాల ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం

కమాన్పూర్, జూన్ 24: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే దిష్టిబొమ్మను చేశారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. శాసనసభ స్పీకర్ పార్టీ పిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్కుమార్ వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, మాజీ సర్పంచ్ తాటికొండ శంకర్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ గుర్రం లక్ష్మీమల్లు, నాయకులు నీలం శ్రీనివాస్, రాంమ్మూర్తి, తోట రాజ్కుమార్, చొప్పరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

ధర్మారం, జూన్ 24: పార్టీ ఫిరాయించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ మండల నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పార్టీ సీనియర్ నేత పూస్కూరు జితేందర్ రావు ఇంటిలో పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. కేసీఆర్ ఫొటోతోనే 2018, 2023లో వరుసగా సంజయ్ కుమార్ ఎమ్మెల్యేగా విజయం సాధించారని వారు గుర్తు చేశారు. తక్షణమే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజా తీర్పును కోరాలని వారు స్పష్టం చేశారు. సమావేశంలో ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మిట్ట తిరుపతి, దొంగతుర్తి, బంజేరు పల్లి ఎంపీటీసీలు దాడి సదయ్య, భూక్యా సరిత రాజు నాయక్,ఏఎంసీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య,మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫి, ధర్మారం మాజీ ఉప సర్పంచ్ ఆవుల లత, పార్టీ సోషల్ మీడియా మండలాధ్యక్షుడు దేవి నళినీకాంత్,బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు దేవి వంశీక1ష్ణ,పార్టి నాయకులు కాంపెల్లి చంద్ర శేఖర్,ఆవుల శ్రీనివాస్,ఆవుల వేణు,బాలసాని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కారం

పెద్దపల్లి, జూన్24: విద్యుత్ సమస్యల పరిష్కారానికి సోమవారం జిల్లాలోని విద్యుత్ సెక్షన్ కార్యాలయాలు, సూపరింటెండెంట్ ఇంజినీర్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించినట్లు ఎస్ఈ బొంకూరి సదుర్శన్ తెలిపారు. జిల్లాలో విద్యుత్ ప్రజావాణి కార్యక్రమంలో 6 దరఖాస్తులు స్వీకరించినట్లు వెల్లడించారు. విద్యుత్ ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. కొత్త కనెక్షన్ల కోసం మీసేవ కేంద్రం ద్వారా నమోదు చేసుకున్న వెంటనే మీటర్ ఏర్పాటు చేస్తామని ఎస్ఈ తెలిపారు.

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

వర్షాకాలం దృష్ట్యా సమస్యల పరిష్కారానికి పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసిన ట్లు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు, డ్రైనేజీలలో వర్షపు నీరు నిల్వ, ఇతర సమస్యలపై (శానిటేషన్, ఎలక్ట్రికల్) ఫిర్యాదుకు సెల్ నంబర్ 63031 27484కు కాల్ చేసి సమస్యలను తెలియజేయవచ్చునని సూచించారు.

గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు

మంథని, జూన్ 24: గంజాయి విక్రయించే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ హెచ్చరించారు. రామగిరి మండలం నాగెపల్లి గ్రామంలో గంజాయి విక్రయిస్తున్న బుర్ర వంశీకృష్ణ, పప్పు అనిల్, సిరిసిల్ల శివసాయిలను సోమవారం అరెస్టు చేశారు. వారి నుంచి 3.5కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు వివరాలను మంథని పోలీస్స్టేషన్లోని సీఐ కార్యాలయంలో ఏసీపీ మడత రమేశ్ కేసు వివరాలు వెల్లడించారు. కరీంనగర్ జిల్లా మొగ్దుంపూర్కు చెందిన బుర్ర వంశీకృష్ణ, పప్పు అనిల్, సిరిసిల్ల శివసాయి అనే ముగ్గురు వ్యక్తులు గంజాయికి బానిస కావడంతో పాటు కొనుగోలు చేయడానికి డబ్బులు లేక పోవడంతో సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించేందుకు గంజాయిని విక్రయిస్తున్నారన్నారు. భద్రాచలం ఏరియాలో తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి చుట్టూ పక్కల గ్రామాల్లో రహస్యంగా గంజాయి అలవాటు ఉండే వారికి ఎక్కువ డబ్బులకు విక్రయిస్తున్నారన్నారు. వీరు రామగిరి పోలీస్స్టేషన్ పరిధి గల నాగేపల్లి గ్రామంలో గంజాయి విక్రయిస్తుండగా సీఐ వెంకటేశ్వర్లు వీరిని అరెస్టు చేశారు. వారి నుంచి 3.5కిలోల గంజాయి, ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసిట్లు తెలిపారు. గంజాయి విలువ రూ. 87500ఉంటుందన్నారు. యువత, విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న గంజాయి ఎవరైనా విక్రయించినా, సేవించినా వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నెల కాలంలో మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని 1.70 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని ఇద్దరిని అరెస్టు చేశామని, ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలో నలుగురి నుంచి గంజాయి స్వాధీనపరుచుకుని వారిపై కేసులు నమోదు చేశామని వెల్లడించారు.

వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రమేశ్

భారతీయ ప్రమాణాలు- నాణ్యతపై అవగాహన

పెద్దపల్లి, జూన్24:భారతీయ ప్రమాణాలు,నాణ్యత వివరాలపై జిల్లా అధికారులు అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో భారతీయ ప్రమాణాలు నాణ్యత వివరాలపై జిల్లా అధికారులకు బీఐఎస్ ప్రతినిధులు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీతో కలిసి పాల్గొన్నారు. బీఐఎస్ ప్రతినిధులు జిల్లా అధికారులకు భారతీయ ప్రమాణాలు నాణ్యత వివరాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో బీఐఎస్ సంచాలకుడు పీవీ శ్రీకాంత్, సంయుక్త సంచాలకులు సవిత, ఎస్పీవో ఈ అభిసాయి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ -2010పై అవగాహన

ప్రైవేట్ క్లీనిక్స్, హాస్పిటల్స్, డయోగ్నోస్టిక్స్ సెంటర్ల సిబ్బందికి తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ –2010పై అవగాహన కల్పించినట్లు డీఎంహెచ్వో డాక్టర్ కే ప్రమోద్ కుమార్ తెలిపారు. కలెక్టరేట్లోని డీఎంహెచ్వో కార్యాల యంలో తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్– 2010, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్పై ప్రైవేట్ క్లీనిక్స్, హాస్పిటల్స్, డయోగ్నోస్టిక్స్ సెంటర్లలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ సెల్ సిబ్బంది, అధికారులకు అవగాహన కల్పించి, తీసుకో వాల్సిన చర్యలపై రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ (టీబీ) డాక్టర్ ఏ రాజేశం పలు సూచన లు చేశారు. ప్రైవేట్ హాస్పిటల్స్లలో చార్జీల పట్టికను (టారిఫ్ బోర్డ్), అందించే సేవలు, డాక్టర్లు, సిబ్బంది పేర్లతో బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వీ వాణిశ్రీ, డాక్టర్ కేవీ సుధాకర్ రెడ్డి, డాక్టర్ మధుకర్ రెడ్డి, సీఈఏ సెల్ సభ్యుడు వేణు ప్రసాద్, డిప్యూటీ డెమో ఎస్ వెంకటేశ్వర్లు, ఎంపీహెచ్వో టీ రాజేశం, ఎల్టీవీ శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీచైతన్య హైస్కూల్ సీజ్

ఫర్టిలైజర్సిటీ, జూన్ 24: పట్టణంలోని సప్తగిరికాలనీలోని శ్రీ చైతన్య హైస్కూల్ను రామగుండం ఎంఈవో రాజయ్య సోమవారం సీజ్ చేశారు. పాఠశాలకు ఏలాంటి అనుమతులు లేవని పట్టణంలోని పలు విద్యార్థి సంఘాల నాయకులు చేసిన ఫిర్యాదుకు స్పందించిన ఎంఈవో పాఠశాలకు చేరుకున్నారు. పాఠశాలకు అనుమతులు లేకపోవడంతో సంబంధిత ఉన్నతస్థాయి అధికారులు, సిబ్బంది ఎంఈవో పాఠశాలను సీజ్ చేశారు.

కారుణ్య నియామకపత్రాలు అందజేత

యైటింక్లయిన్ కాలనీ, జూన్ 24 : ఆర్జీ–2 డివిజన్లో కారుణ్యం ద్వారా ఉద్యోగాలు పొందిన 14మంది వారసులకు సోమవారం ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్యదర్శి జీగురు రవీందర్, డీజీఎం(ప) రాజేంద్రప్రసాద్, ఐఈడీ మురళీకృష్ణ , డీవైపీఎం వంశీధర్లు తదితరులు పాల్గొన్నారు.

బల్దియాలో అవకతవకలపై ఫిర్యాదు

కోల్సిటీ, జూన్ 24: రామగుండం నగర పాలక సంస్థ డీజిల్ కుంభకోణంపై విచారణ జరిపించి బాధ్యులైలపై అధికారులపై చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ, డీహెచ్పీఎస్ నాయకులు ఎంఏ గౌస్, మద్దెల దినేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ సీ.హెచ్ శ్రీకాంత్కు ఫిర్యాదు చేశారు.

కార్యవర్గం ఎన్నిక

జూలపల్లి, జూన్ 24 : పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల రామ్మూర్తి ఆధ్వర్యంలో జూలపల్లిలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడిగా మేర్గు రమేశ్, ఉపాధ్యక్షులుగా కోడూరి రాజేశ్వర్, కొండ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా సిరిపురం సత్యం, సహాయ కార్యదర్శిగా సంబారి ఆంజనేయులు, కోశాధికారిగా మేర్గు కన్కయ్య, మహిళ విభాగం అధ్యక్షురాలిగా కొండ విజయను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడు దేవసాని లక్ష్మిపతి, నాయకులు చిప్ప భాస్కర్, బూర్ల ధనంజయ్, స్వతంత్ర కుమార్, అందె రాజయ్య, ఉప్పుల తిరుపతి, బైరి భూమయ్య, దీకొండ పోశాలు, దీకొండ ఆంజనేయులు, వెంగళ అనంతం పాల్గొన్నారు

వేధింపులు తాళ లేక వివాహిత ఆత్మహత్య

సుల్తానాబాద్, జూన్ 24: పూసాల గ్రామానికి చెందిన వివాహిత మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన దాసరి రమ(33)కు గొల్లపల్లి గ్రామానికి చెందిన దాసరి శ్రీశైలంతో 15 ఏళ్ల క్రితం వివాహమైంది. పెళ్లి సమయంలో కట్నకానుకలతో పాటు ఆటో కొనిచ్చారు. కొంతకాలం అనంతరం తిరిగి రూ. 5 లక్షలు అదనంగా తీసుకురావాలని భర్త వేధించాడు. దీంతో రమ పూసాలకు రాగా పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ చేసి సర్ది చెప్పారు. భర్త శ్రీశైలం, అత్త దాసరి కొమురమ్మ, తోడికోడలు దాసరి లక్ష్మి మరింత వేధింపులకు గురి చేశారు. దీంతో రమ ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించగా గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన సుల్తానాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ తరలించడంతో డాక్టర్ల సూచన మేరకు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు చికిత్స పొందుతూ సోమవారం రమ మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి కూతురు కొడుకు ఉన్నారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో పెద్దపల్లి టాప్

పెద్దపల్లి కమాన్, జూన్ 24 : రాష్ట్ర విద్యాశాఖ సోమవారం విడుదల చేసిన ఇంటర్మీడియేట్ సప్లిమెంటరీ ఫలితాల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పెద్దపల్లి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. పెద్దపల్లి జిల్లాలో 1086 (55.95 శాతం) మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. జగిత్యాలలో 1197 (50.06), సిరిసిల్లలో 453 (35.75), కరీంనగర్ 1501 (35.05) మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాశాఖాధికారులు వెల్లడించారు.

రాష్ట్రస్థాయి లో ప్రథమ ర్యాంకు

ఏ నవీన్ కుమార్

సుల్తానాబాద్, జూన్ 24: ఇంటర్మీడియట్ సప్లమెంటరీ ఫలి తాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధిం చినట్లు ప్రిన్సిపాల్ ఎండీ మెహరాజ్ తెలిపారు. సోమవారం విడుదలైన ఫలితాలలో ఎంపీసీ విభాగం లో అమరగొండ నవీన్ కుమార్ 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవ డంతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

గిరిజన కళాశాల విద్యార్థుల ప్రతిభ

మంథని, జూన్ 24: ఇంటర్ ఫలితాల్లో మంథని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల ఫస్టియర్, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ జే కవిత సోమవారం తెలిపారు. ఇంటర్మీడియట్ ఇంప్రుమెంట్, సప్లిమెంటరీ పరీక్షల రిజల్ట్ విడుదల కాగా కళాశాలలో బైపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కావేరి అనే విద్యార్థి 943, ఎంపీసీలో బిందు 927 మార్కులు సాధించగా, ప్రథమ సంవత్సరంలో రషిత్మ అనే విద్యార్థి బైపీసీలో 426, ఎంపీసీలో వర్షిత 424, అర్చన 420 మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్తో పాటు అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించడంతో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుదారులకు ఉచిత భోజనం

పెద్దపల్లి: ఉచిత భోజన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, జూన్24: ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చే దరఖాస్తుదారులకు ప్రతి సోమవారం మధ్యాహ్నం ఉచితంగా భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో లయన్స్ క్లబ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత భోజన కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్లు జే అరుణ శ్రీ, జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొబైల్ వాహనం ద్వారా భోజన సౌకర్యం ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. అన్నం, రెండు కూరలు, సాంబార్తో నాణ్యమైన భోజనం అందిస్తామని తెలిపారు. భోజన సౌకర్యం ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన లయన్స్ క్లబ్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎరబాటి వెంకటేశ్వర్ రావు, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కావేటి రాజగోపాల్, సాదుల వెంకటేశ్వర్లు, బండ బాబురావు, బాలకిషన్ జకోటియా, వేల్పుల రమేష్, మీసాల సత్యనారాయణ, రాంరెడ్డి, పయ్యావుల కొమురయ్య, రాంకిషన్, తూము రవీందర్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యం

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యమిస్తున్నట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు జే అరుణశ్రీ, జీవ శ్యామ్ ప్రసాద్లాల్, పెద్దపల్లి ఆర్డీవో బీ గంగయ్యతో కలిసి కలెక్టర్ ప్రజల అర్జీలను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణికి వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

టాస్క్ భవనం ఆధునీకరణ పనులు పూర్తి చేయాలి.

టాస్క్ భవనం ఆధునీకరణ పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను సూచించారు. సోమవారం పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలోని టాస్క్ భవనాన్ని సందర్శించి టాస్క్ భవనం ఆధునీకరణ పనులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా టాస్క్ మేనేజర్ గంగా ప్రసాద్, పంచాయతీ రాజ్ ఈఈ గిరీష్ బాబు, డీఈ శంకరయ్య, ఏపీఎం సంపత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్ల తనిఖీ

పెద్దపల్లి కమాన్, జూన్ 24 : జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల సంక్షేమ హాస్టల్, రంగంపల్లిలోని బీసీ బాలుర సంక్షేమ హాస్టల్ను సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తనిఖీ చేశారు. సంక్షేమ హాస్టళ్లను ఆసాంతం పరిశీలించిన కలెక్టర్ హాస్టళ్లలో కల్పిస్తున్న సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

క్రీడా పాఠశాల్లో ఎంపికకు పోటీలు

జ్యోతినగర్, జూన్ 24: తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలు హకీంపేట, మేడ్చల్, కరీంనగర్లలో నాలుగో తరగతిలో ప్రవేశం కోసం 2024–25 నూతన విద్యా సంవత్సరానికి గాను ఈ నెల 26, 27 తేదీల్లో ఎన్టీపీసీ టీటీఎస్లోని జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడా మైదానంలో ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు రామగుండం మండల విద్యాధికారి రాజయ్య తెలిపారు. 26న పాలకుర్తి మండలం, 27న రామగుండం మండల విద్యార్థులకు పోటీలు ఉంటాయని వివరించారు. అదనపు సమాచారం కోసం రామగుండం, గోదావరిఖనికి చెందిన జడ్పీ హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్లు విజయ్కుమార్, కే లక్ష్మణ్ల 98492 18365, 9849798320 సెల్ నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ మండల స్థాయి పోటీలో ఎంపికైన క్రీడాకారులకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐటీఐ క్రీడా మైదానంలో ఈ నెల 28న ఉదయం రిపోర్టు చేయాలని పేర్కొన్నారు.

సుల్తానాబాద్, జూన్ 24 : ఈ నెల 26న సుల్తానాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామని ఎంఈఓ సురేందర్ కుమార్ తెలిపారు. ఉదయం 9 గంటలకు హాజరు కావాలని సూచించారు. వివరాలకు పీఈటీ డీ రమేశను సెల్ నంబర్ 9490 674874లో సంప్రదించాని సూచించారు.

కమాన్పూర్, జూన్ 24: కమాన్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో ఈనెల 26న ఎంపిక పోటీలు ఉంటాయని ఎంఈవో సురేందర్ కుమార్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం విజయ్కుమార్ తెలిపారు. ఈ పోటీల్లో ఎంపికైన విద్యార్థులు ఈనెల 27,28 తేదీల్లో జిల్లా స్థాయిలో జరిగే ఎంపిక పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు.

ఎంపిక పోటీలు షురూ

మంథని, జూన్ 24: తెలంగాణ క్రీడా పాఠశాల (టీజీఎస్ఎస్)ల్లో ప్రవేశాలకు మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఎంపిక పోటీలను సోమవారం ఎంపీపీ కొండ శంకర్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రారంభించారు. 50 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. 10 మంది ప్రతిభ కనబర్చి ఈ నెల 27, 28వ జరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎంఈవో లక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, మండల నోడల్ అధికారి హరిప్రసాద్, ఇంఛార్జి హెచ్ఎం శ్రీదేవి, ఎస్జీఎఫ్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ, మండల క్రీడా పోటీల ఎంపిక కో–ఆర్డినేటర్ కొమురోజు శ్రీవాస్, వ్యాయామ దర్శకులు దొమ్మటి రవి,మాధురి, సమ్మయ్య, శ్రీనివాస్, సీఆర్పీలు మల్లయ్య, స్వ